క్లుప్తంగా

నేటి నుంచి లష్కర్‌గూడలో కంటివెలుగు

అబ్దుల్లాపూర్‌మెట్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం నుంచి లష్కర్‌గూడ గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహించనున్నట్లు సర్పంచ్ ఏసూరి పారిజాత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలోని ప్రజలందరూ ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

బాలికా రక్షణపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఏపీఓ అనిత

ఇబ్రహీంపట్నం రూరల్: బాలికల రక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వయోజన విద్యాశాఖ అసిస్టెంట్ ప్రోగ్రాం అధికారి అనిత తెలిపారు. ఆదిబట్ల మున్సిపాలిటీలోని కొంగర కలాన్ ప్రభుత్వ పాఠశాలలో బాలిక రక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏపీఓ అనిత మాట్లాడుతూ.. పాఠశాల స్థాయి నుంచే మంచి బుద్ధులు నేర్చుకోవాలని సూచించారు. సామర్థ్యాల సాధన కోసం కృషిచేయాలని తెలిపారు. సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు శాస్త్రి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాంపూర్ ఎమ్మార్పీఎస్ కార్యవర్గం ఎన్నిక

తలకొండపల్లి: మండల పరిధిలోని రాంపూర్‌లో బుధవారం ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కిరణ్‌పూలే ఆధ్వర్యంలో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా యాదయ్య, అధికార ప్రతినిధిగా నర్సింహ, ఉపాధ్యక్షులుగా శివశంకర్, శంకర్, ప్రధాన కారదర్శిగా కుమార్, కార్యదర్శులుగా హరీష్, శ్రీనివాస్, కోశాధికారిగా యాదయ్య, ప్రచార కార్యదర్శులుగా అర్జున్, అంజయ్య, గౌరవ సలహాదారులుగా శ్రీశైలం, విజయ్‌కుమార్, అంజయ్య, మహేష్‌తో పాటు, మరో పదిమంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, నారాయణ, ఆంజనేయులు, మహేష్, బాలకృష్ణ, కిరణ్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

తలకొండపల్లి: మండల పరిధిలోని మాదాయిపల్లికి చెందిన జయమ్మ (54) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్, ఎంపీటీసీ అంబాజీ, ఉప సర్పంచ్ అజీజ్ బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో యాదయ్య, తిరుపతయ్య, శాంతయ్య, గౌరయ్య, అంజయ్య పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

కడ్తాల్: నిరుపేదలకు సీఎం రిలీఫ్‌ఫండ్ పథకం వరమని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన ఆర్.నరేశ్‌కు రూ.1.50 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరైంది. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్సీ నివాసంలో బాధిత కుటుంబానికి చెక్కును ఎమ్మెల్సీ అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వేణుగోపాల్, నాయకులు యాదగిరిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, సత్యం, యాదయ్య తదితరులు ఉన్నారు.

మునుగనూరులో పోస్టాఫీస్ పథకాలపై ప్రచారం

హయత్‌నగర్: పోస్టాఫీస్ ద్వారా అందే పొదుపు పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హైదరాబాద్ ఈస్ట్ పోస్టల్ డివిజనల్ సూపరింటెండెంట్ శర్మ అన్నారు. తపాలా శాఖ సేవలపై బుధవారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీలోని మునుగనూరులో పోస్టల్ సిబ్బంది ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శర్మ మాట్లాడుతూ... పొదుపు పథకాల్లో బ్యాంకులకంటే అధిక వడ్డీలను చెల్లిస్తున్నామని.. పేద, మధ్యతరగతి ప్రజల కోసం ఎన్నో చిన్నమొత్తాల పొదుపు పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. టైం డిపాజిట్, రికరింగ్ డిపాజిట్, సుకన్య సంవృద్ధి యోజన, సీనియర్ సిటిజన్ స్కీం, కిసాన్ వికాసపత్రం, మంత్లీ ఇన్‌కం స్కీం, గ్రామీణ ప్రజల కోసం గ్రామీణ తపాలా బీమా పథకాన్ని అమలుచేస్తున్నామని తెలిపారు. 399 రూపాయలకే ప్రమాద బీమా పథకాన్ని ప్రవేశపెట్టామని తెలిపారు. ఆయా పథకాల్లో ఎక్కువమందిని చేర్పించడమే లక్ష్యంగా ఈనెల 20–24 వరకు ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కౌన్సిలర్లు స్వాతి అమరేందర్‌రెడ్డి, సంగీతా మోహన్‌గుప్త, ఎస్పీఎం రేఖ, ధన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీఓను కలిసిన నెర్రపల్లి రైతులు

ఇబ్రహీంపట్నం: నెర్రపల్లి గ్రామ రైతులతో కలిసి ఆర్డీఓ వెంకటాచారికి రైతు సంఘం నేతలు బుధవారం వినతిపత్రం సమర్పించారు. నెర్రపల్లిలో సేకరిస్తున్న భూమికి సంబంధించి రైతులకు ఎకరాకు 800 గజాల చొప్పున ఇవ్వాలని విన్నవించారు. ఉన్నతాధికారులతో చర్చించి ఈ అంశంపై నిర్ణయం తీసుకుంటామని ఆర్డీఓ వారికి తెలియజేశారు. రైతు సంఘం నాయకులు మధుసూదన్‌రెడ్డి,రామకృష్ణారెడ్డి, లింగం తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ సేవలు చిరస్మరణీయం

- ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి
- కల్వకుర్తి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల్లో జయంతి వేడుకలు



ఆమనగల్లు: సంత్ సేవాలాల్ శోభాయాత్రలో గిరిజనులు

ఆమనగల్లు: గిరిజనుల ఆరాధ్యదైవ్యం సంత్ సేవాలాల్ మహరాజ్ సమాజ శ్రేయస్సుకోసం చూపించిన మార్గం అందరికీ ఆదర్శనీయమని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆమనగల్లు పట్టణంలో గిరిజనుల ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని సేవాలాల్ గుట్టపై ఏర్పాటు చేసిన సేవాలాల్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు ఆమనగల్లు పట్టణంలో శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి సతీమణి అశ్లేషారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పత్యానాయక్, మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైఎస్సార్‌టీపీ కల్వకుర్తి ఇన్‌చార్జి చీమర్ల అర్జున్‌రెడ్డి, జెడ్పీటీసీలు ఉప్పల వెంకటేశ్, పోతుగంటి భరత్, అనురాధ, ఎంపీపీ అనిత విజయ్, వైస్ఎంపీపీ జక్కు అనంత రెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్జున్‌రావ్, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

అధికారికంగా నిర్వహించాలి

తలకొండపల్లి: గిరిజనుల ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ డిమాండ్ చేశారు. ఆయన జయంతి రోజున సెలవు దినంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండల కేంద్రంలోని క్రాస్‌రోడ్డు వద్ద సేవలాల్ మహరాజ్ జయంతి వేడుకలను బంజారా సోదరులు ఘనంగా నిర్వహించారు. వివేకానంద విగ్రహం నుంచి బస్టాండ్ మీదుగా సేవాలాల్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కారక్రమంలో ఎంపీపీ నిర్మల, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు గోపాల్‌నాయక్, లలిత, జ్యోతయ్య, లక్ష్మన్, ఈశ్వర్, రాజు, సింగిల్‌విండో డైరెక్టర్ దేవ్యశ్ల, కృష్ణ, మోత్యా, నవీన్, సాయి, శ్రీరామ్, దేవ్, పవార్, విజేందర్, కృష్ణనాయక్ తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ సేవలు చిరస్మరణీయం

కడ్తాల్: గిరిజనుల ఆరాధ్యదైవం, గోర్ బంజారా ఆధ్యాత్మిక గురువు సంత్ సేవాలాల్ మహరాజ్ గిరిజనుల అభ్యున్నతికి, సంక్షేమానికి చేసిన సేవలు చిరస్మరణీయమని గిరిజన నేతలు కొనియాడారు. బుధవారం కడ్తాల్ మండల కేంద్రంలో సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలను సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గిరిజన సంప్రాదాయ వేషధారణతో మహిళలు, యువకులు వేల సంఖ్యలో హాజరై ఆకట్టుకున్నారు. వేడుకలకు జాతీమ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మానాయక్, ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్‌తో పాటు, గిరిజన ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు హాజరై, సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలో సేవాలాల్ చిత్రపటంతో శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు నరేశ్‌నాయక్, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు జైపాల్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీక్యానాయక్, సర్పంచ్‌లు తులసీరాం, సేవ్యాబావోజీ, శ్వేత, రాములునాయక్, చాంధీ, ఎంపీటీసీ లచ్చిరామ్‌నాయక్, నాయకులు ఉన్నారు.

రంగాపూర్‌లో...

మంచాల: మంచాల మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలు బుధవారం నిర్వహించారు. రంగాపూర్ చౌరస్తా కూడలిలో సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ నర్మద, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బహదూర్, నాయకులు రఘునాయక్, శ్రీను, రాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

అబ్దుల్లాపూర్‌మెట్ సీఐ స్వామి



సీఐ స్వామికి సీసీ కెమెరాలను అందజేస్తున్న కృష్ణారెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్: నేను సైతం కార్యక్రమంలో భాగంగా రాచకొండ కమిషనర్ ఇచ్చిన పిలుపు మేరకు ఎంకేఆర్ డెవలపర్స్ ఎండీ.కృష్ణారెడ్డి బుధవారం రూ.25వేల విలువ చేసే సీసీ కెమెరాలను అబ్దుల్లాపూర్‌మెట్ సీఐ వాసం స్వామికి అందజేశారు. సీఐ స్వామి మాట్లాడుతూ.. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర ఎంతో ఉందని, ప్రతి ఒక్కరూ తమ ఇంటి, వాణిజ్య, వ్యాపార, విద్యాసంస్థల, కాలనీల పరిసరాల్లో సీసీ కెమెరాలను విధిగా ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంచారజాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఒంటెద్దు నరేందర్, బీఆర్ఎస్ నాయకుడు పన్నీర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



ఉపాధ్యాయులతో విద్యార్థులు

ఆమనగల్లు: ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠా లు బోధించారు. ప్రధానోపాధ్యాయురాలిగా తేజ స్విని, పీఈటీలుగా రాఘవేందర్, కార్తీక్, ఎంఈఓ గా శివాని, ఉపాధ్యాయులుగా చరణ్, జ్యోత్స్న, ప్రే మలత, ప్రణవి, అభిషేక్, వివేక్ తదితరులు వ్యవహరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీపాతి రజిత, ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి, ఉపాధ్యాయులు ప్ర సన్న, రామచందర్, బాలమణి, సిబ్బంది అలివేలు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

మనుధర్మ శాస్త్రాన్ని నిషేధించాలి

కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నయ్య



నిరసన తెలుపుతున్న కేవీపీఎస్ నాయకులు

తలకొండపల్లి: మనుధర్మ శాస్త్రాన్ని తక్షణమే నిషేధించాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దుబ్బ చెన్నయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద కేవీపీఎస్ ఆధ్వర్యంలో మనుధర్మ శాస్త్రాని నిషేధించాలని ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ.. మనుధర్మ శాస్త్రం ఆవిష్కరణ కార్యక్రమాన్ని వెంటనే నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పూర్వపు మనుధర్మ శాస్త్రాన్ని ఆవిష్కరిస్తున్నారంటే భారత రాజ్యాంగాన్ని అవమానపర్చుతున్నట్లేనని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మనుధర్మ శాస్త్రం ప్రకారం దళిత, బహుజనులకు.. విద్య, భూమి, ఉండకూడదని.. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు మనుధర్మ శాస్త్రాన్ని దేశవ్యాప్తంగా అమలుచేయాలని కుట్రలు పన్నుతున్నాయన్నారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ కుట్రలను తిప్పికొట్టేందుకు దళిత బహుజనులందరూ సంఘటితమై పోరాటం చేయాల్సిన అవసరముందన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు కిరణ్‌పూలే, కేవీపీఎస్ మండలాధ్యక్షుడు యాదయ్య, నర్సింహ, జంగయ్య, శ్రీశైలం, మల్లేష్, కుమార్, బాలరాజు, అశోక్, రాజీవ్‌గాంధీ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతాం

లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ చెన్నకిషన్‌రెడ్డి



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న చెన్నకిషన్‌రెడ్డి

ఆమనగల్లు: అన్ని దానాల్లో కన్నా అన్నదానం మిన్న అని లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ చెన్నకిషన్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ రీజియన్ చైర్మన్ బావండ్ల వెంకటేశ్ అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో బుధవారం లయన్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ బాలాజీనగర్ అధ్యక్షురాలు గంగాపురం రమ్య కుమారుడు ఆయుష్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా చెన్నకిషన్‌రెడ్డి, బావండ్ల వెంకటేశ్ మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్‌లు సేవా కార్యక్రమంలో ఆదర్శంగా ఉన్నాయని అన్నారు. నిరుపేదల ఆకలి తీర్చడానికి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వీల్స్ ఆన్ మీల్స్ కార్యక్రమం పేరుతో అన్నదానం నిర్వహిస్తున్నట్లు వారు వివరించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్ రాంరెడ్డి, జిల్లా చైర్మన్ మిట్టపల్లి అంజయ్య, మాజీ అధ్యక్షుడు జూలూరి రమేశ్, కోశాధికారి కొండల్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి ఎంగలి బాలకృష్ణ, సభ్యులు వీరబొమ్మ రామ్మోహన్, దోనాదుల మహేశ్, చేగూరి వెంకటేశ్, బిచ్చానాయక్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు ఐకమత్యాన్ని పెంపొందిస్తాయి

ఐక్యతా ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు వరప్రసాద్‌రెడ్డి



బహుమతులు అందజేస్తున్న వరప్రసాద్‌రెడ్డి

తలకొండపల్లి: క్రీడలతో ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని ఐక్యతా ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు వరప్రసాద్‌రెడ్డి అన్నారు. సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని ఐక్యతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని కర్కాస్ తండాలో తాలూకా స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించారు. మూడురోజులుగా కొనసాగుతున్న క్రీడా పోటీలు బుధవారంతో ముగిసాయి. గెలుపొందిన జట్లకు వరప్రసాద్‌రెడ్డి బహుమతులు అందజేశారు. ప్రథమ స్థానంలో నిలిచిన రామ్‌నుంతల తండాకు రూ.20,000, ద్వితీయ స్థానంలో నిలిచిన కర్కాస్‌తండాకు రూ.10,000, తృతీయ స్థానం వచ్చిన కల్వకుర్తికి రూ.5000 వరప్రసాద్ అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకట్రాంరెడ్డి, అనురాధ, నరేందర్‌గౌడ్, ఉపసర్పంచ్ రవి, శంకర్, ఫౌండేషన్ సభ్యులు నూనె రాఘవేందర్, భరత్, శివ, విజయ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కంటివెలుగు



ఇబ్రహీంపట్నం: ఐ డ్రాప్స్ వేస్తున్న యాదగిరి

ఇబ్రహీంపట్నం: కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 8వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మంద సుధాకర్, భర్తకి జగన్, జెర్కొని బాలరాజు, బీఆర్ఎస్ నాయకులు నల్లబోలు శ్రీనివాస్‌రెడ్డి, చిన్న, శివ పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోండి..

యాచారం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ విజయలక్ష్మి సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం కంటి వెలుగు పథకంపై యాచారం పీహెచ్‌సీ వైద్య సిబ్బందితో సమావేశమై వివరాలు తెలుసుకున్నారు.

రామకృష్ణాపురంలో..

తలకొండపల్లి: కంటి వెలుగును సద్వినియోగం చేసుకొని దృష్టి లోపాలను బాగు చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ కేశవరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని రామకృష్ణాపురంలో.. సర్పంచ్ ఎల్లమ్మ, తిరుపతయ్యతో కలిసి కంటి వెలుగు కేంద్రాన్ని కేశవరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్, డాక్టర్ శ్వేత, ఎంపీటీసీ రమేష్, వార్డుసభ్యులు భాస్కర్‌రెడ్డి, కార్యదర్శి విష్ణు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మాణిక్‌రెడ్డికే మద్దతు

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో టీఎస్ యూటీఎఫ్ నేతలు



యాచారం: ప్రచారంలో పాల్గొన్న రాములు, ఉపాధ్యాయులు

యాచారం: ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసే మాణిక్‌రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీహెచ్ రాములు పేర్కొన్నారు. మండల పరిధిలోని గునుగల్, చింతుల్ల, నందివనపర్తి, కొత్తపల్లి, మాల్, చింతపట్ల తదితర ఉన్నత పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయులను బుధవారం కలిసి మాణిక్‌రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర కార్యదర్శి శాంతికుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు అనిల్‌కుమార్, సాంబయ్య, మల్లేష్, జిల్లా కోశాధికారి జగన్నాథం, యాచారం మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు నర్సింహ, అంజయ్య, ధన్‌రాజ్, జంగయ్య, మహేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మంచాల మండలంలో..

మంచాల: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు టీఎస్‌యూటీఎఫ్ బలపర్చిన అభ్యర్థి పాపన్నగారి మానిక్‌రెడ్డికి వేసి గెలిపించాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఏర్పుల గాలయ్య కోరారు. బుధవారం మంచాల మండలంలోని ఆరుట్ల, మంచాల, జాపాల, లోయపల్లి, పెరికిరాల తండా, రంగాపూర్, చెన్నారెడ్డిగూడ, తాళ్లపల్లిగూడ, లింగంపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులను కలిసి ఈమేరకు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి కిషన్ చౌహన్, మండల అధ్యక్షుడు అజ్మత్ ఖాన్, ప్రధాన కార్యదర్శి బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి: ఆర్డీఓ

తలకొండపల్లి: కందుకూర్ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీఓ రాజేష్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలపై వివిధ రాజకీయ ప్రజాప్రతినిధులు, నాయకులతో బుధవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నేత శంకర్‌తో పాటు, స్థానిక నాయకులు హాజరయ్యారు. ఆర్డీఓ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి జగన్‌రెడ్డి, అంజయ్యగౌడ్, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

పన్నులతోనే గ్రామాభివృద్ధి

ఎంపీపీ కొప్పు సుకన్య

యాచారం: మార్చి 25లోపు మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో ఇంటి పన్నులు వంద శాతం వసూల్ చేయాలని ఎంపీపీ కొప్పు సుకన్య సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో వసూల్ చేసే పన్నుల ద్వారా ప్రాధాన్యత కింద గుర్తించిన అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని సూచించారు. పన్నుల వసూళ్లల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యుల సహకారం తీసుకోవాలని సూచించారు. ఈజీఎస్ నిధులతో గ్రామాల్లో చేపట్టే సీసీ రోడ్లు వెంటనే ప్రారంభించి పూర్తిచేయాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమ పనుల్లో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించరాదని అన్నారు. ఎంపీడీఓ విజయలక్ష్మి ఉన్నారు.

కాలినొప్పితోనే పాదయాత్ర



కాలుకు పట్టీ కట్టించుకుంటున్న ప్రశాంత్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: ప్రగతి నివేదన పాదయాత్ర చేస్తున్న క్రమంలో బీఆర్ఎస్ యువనాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి కుడి కాలు బెనికింది. బెనకిన కాలు నొప్పితోనే బుధవారం రాయపోల్, ముకునూర్, దండు మైలారం గ్రామాల్లో ఆయన పాదయాత్రను కొనసాగించారు. బెనికిన కాలుకు పట్టీ కట్టి పాదయాత్ర చేశారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా ప్రగతి నివేదన పాదయాత్ర ఆపే ప్రసక్తే లేదని ప్రశాంత్‌రెడ్డి అన్నారు.

కనులపండువగా బ్రహ్మోత్సవాలు



తలకొండపల్లి: లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో పూజలు

తలకొండపల్లి: మండల పరిధిలోని వెల్జాల్ వేదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. బుధవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ నేత సీఎల్ శ్రీనివాస్‌యాదవ్, సర్పంచ్ సంగీత, పీఏసీఎస్ చైర్మన్ కేశవరెడ్డి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వేద పండితులు యాదగిరి నర్సింహయ్య శాస్త్రి, శ్రీనివాసమూర్తి, మాజీ ఎంపీపీ శ్రీనివాసుయాదవ్, సింగిల్‌విండో చైర్మన్ కేశవరెడ్డి, వైస్ చైర్మన్ రవికుమార్, ఎంపీటీసీ అంబాజీ పాల్గొన్నారు.

నేటి నుంచి అయ్యసాగరంలో...

ఆమనగల్లు: ఆమనగల్లు మండలం రాంనుంతల గ్రామ పరిధిలోని అయ్యసాగరంలో వెలసిన శ్రీ త్రిపురాంతకేశ్వరస్వామి ఆలయంలో నేటి నుంచి ఈనెల 22 వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని దేవాలయ మేనేజింగ్ ట్రస్టీ కరుణాకర్‌రెడ్డి, రాంనుంతల సర్పంచ్ సోన , కోనాపూర్ సర్పంచ్ కడారి మల్లమ్మ, ఎంపీటీసీ సరిత పంతునాయక్ కోరారు.

మల్లప్పగుట్ట శివాలయంలో..

తలకొండపల్లి: మండల పరిధిలోని చెన్నారం సమీపంలో వెలిసిన మల్లప్పగుట్ట మల్లికార్జున స్వామి శివాలయ బ్రహ్మోత్సవాలు నేటినుంచి ప్రారంభమై 20వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్, మాజీ సర్పంచ్ పాండయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రైస్‌మిల్లర్స్ అధ్యక్షుడిగా అంజయ్యగుప్తా



ఆమనగల్లు: ఆమనగల్లు డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన మిట్టపల్లి అంజయ్యగుప్తా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం జరిగిన ఆమనగల్లు డివిజన్ రైస్‌మిల్లర్స్ కార్యవర్గ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. సమావేశానికి ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాల రైస్‌మిల్లర్స్ యజమానులు హాజరయ్యారు. అధ్యక్షుడిగా మిట్టపల్లి అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా మంచుకొండ విష్ణువర్ధన్, కోశాధికారిగా జ్ఞానేశ్వర్, సహాయకార్యదర్శిగా దోనాదుల స త్యనారాయణ, ఉపాధ్యక్షులుగా చెర్కు యాదయ్య, క రుణాకర్, కండె జగదీశ్వర్, యాదయ్య, వేణుగోపాల్, కార్యదర్శులుగా కండె భాస్కర్, ఆకుతోట శ్రీనివాస్, భద్రయ్య, వజ్రలింగం, మధుసూదన్, కార్యవర్గ సభ్యులుగా ప్రకాశ్, సామల కృష్ణయ్య, నిరంజన్, శ్రీనివాస్, శేఖరయ్య, శ్యాంరాజ్, శ్రీనివాస్, గోవింద్‌కొండయ్య, సలహాదారులుగా శ్రీనివాస్, గార్లపాటి గణేశ్, కరుణాకర్, నాగబండిరాములు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

కామ్రేడ్ ధర్మభిక్షంకు నివాళి



అబ్దుల్లాపూర్‌మెట్: ధర్మభిక్షం విగ్రహానికి నివాళి అర్పిస్తున్న మాజీ ఎంపీ బూర, నాయకులు

ఇబ్రహీంపట్నం: తెలంగాణ సాయుధ పోరాటయోధుడు, మాజీ ఎంపీ కామ్రేడ్ దర్మభిక్షం జయంతిని ఇబ్రహీంపట్నంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం ధర్మభిక్షం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గౌడ సంఘం నేతలు రాములు, నిరంజన్, యాదయ్య, మహేశ్, అశోక్, యాదయ్య, నర్సింహ, లక్ష్మయ్య పాల్గొన్నారు.

అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలో..

అబ్దుల్లాపూర్‌మెట్: తెలంగాణ సాయుధ పోరాటయోధుడు కామ్రేడ్ బొమ్మగాని ధర్మబిక్షం గౌడ్ జయంతిని బుధవారం అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. మండలకేంద్రంలోని ధర్మభిక్షం విగ్రహానికి భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. బీజేపీ రాష్ట్ర నాయకులు హరిశంకర్‌గౌడ్, దయానంద్, మండల బీజేపీ అధ్యక్షుడు విష్ణుగౌడ్, నాయకులు.. దేవేందర్‌గౌడ్, గణేష్, ధనుంజయ్, నర్సింహ, రమాదేవి, శ్రీలత, వడ్డేపల్లి పాపయ్యగౌడ్, ప్రవీణ్, బాలరాజు, రాజు, జంగయ్య భూకైలాస్ పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో..

సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్మభిక్షం విగ్రహానికి పూలమాల వేసి ఆ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఆ పార్టీ నాయకులు రవీంద్రాచారి, యాదిరెడ్డి, కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ హరిసింగ్‌నాయక్, నర్సింహ, ప్రసాద్, నారాయణ, యాదగిరి, నిరంజన్, చందన, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.